## మైనర్ బాలిక కిడ్నాప్ సంబంధించి ఫోక్సో కేసు నమోదు

### పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 17:** లింగాల మండలం గుణకనపల్లె గ్రామంలో నవంబర్ ఏడవ తేదీ జరిగినటువంటి బాలిక కిడ్నాప్ కేసులో నిందితున్ని అదుపులోకి తీసుకొని ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం లింగాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షేక్ ఇమ్రాన్ తండ్రి బాబ్జాన్ 20 సంవత్సరములు గల యువకుడు గత కొద్ది కాలంగా చదువుతున్న ఒక అమ్మాయిని వేధిస్తున్నాడని, ఇమ్రాన్ ప్రేమను అంగీకరించని అమ్మాయి తన తల్లిదండ్రులకు తెలియజేయగా ఇమ్రాన్ ను గట్టిగా మందలించగా మనసులో పెట్టుకున్న ఇమ్రాన్ ఎవరు లేని సమయంలో అద్దెకు కారును తీసుకొని గుణకంపల్లి లోని అమ్మాయి స్వగృహం నుండి ఆమెను కిడ్నాప్ చేసి అనంతపురం తరలించి కొన్ని రోజులపాటు శారీరకంగా బలవంతం చేశారని లింగాల పోలీసులకు విచారణ చేపట్టిన పోలీసులు తాతిరెడ్డి పల్లె వద్ద అదుపులోనికి తీసుకొని ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు.

## దళిత యువకులకు ఉద్యోగాలు, జీవనోపాధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి,

### ఎస్సి, ఎస్టి లకు సబ్సిడీ రుణాలు బ్యాంకు లింకు లేకుండా మంజూరు చేయాలి.

### ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు






కడపకదిలించే వార్త/ నవంబర్ 17 : దళిత యువకులకు ఉద్యోగాలు ఉపాధి కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ రుణాలు లింక్ లేకుండా మంజూరు చేయాలని ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమాన హక్కుల మార్గం ఇప్పటికీ సమాజంలో పూర్తిగా అమలు కావడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో దళిత, గిరిజన వెనుకబడిన వర్గాల యువకులు విద్యావంతులైనా ఉద్యోగ అవకాశాల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ నియామకాలు తగ్గిపోవడంతో ప్రైవేటు రంగంపై ఆధారపడుతు న్నారు. కానీ, ప్రైవేటు సంస్థలు కులం ఆధారంగా దళిత యువకులకు ఉద్యోగాలు నిరాకరించడం జరుగుతుంది. అది రాజ్యాంగ విరుద్ధం సామాజిక అన్యాయం జరుగుతుందన్నారు. దళితయువతకు సొంత ఆస్తులు, స్వయం ఉపాధి అవకాశాలు లేకపోవడం వలన నిరుద్యోగం, అప్పులు, మానసిక ఒత్తిడి అసమానలతో పోరాడుతున్నారు. మా ప్రధాన డిమాండ్స్ ఎస్సి, ఎస్టి వర్గాల యువతకు సబ్సిడీ రుణాలు బ్యాంకు లింక్ లేకుండా నేరుగా ప్రభుత్వమే మంజూరు చేయాలి. దళిత యువత ఉపాధి అభివృద్ధి నిధి ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలి. దళిత యువతకు ఉచిత ట్రైనింగ్, స్టార్టప్ ప్రోత్సాహక పథకాలు, వడ్డీ రహిత రుణాలు అందించాలి. ఎస్సీ ఎస్టీలకు పక్క గృహాల నిర్మాణాల కొరకు 2.50 లక్షల రూపాయలను ఆరు లక్షలకు పెంచాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలి ప్రభుత్వం తక్షణమే చట్టం ప్రైవేట్ కంపెనీలలో ఎస్సీ, ఎస్టీ నా వర్గాల వారికి రిజర్వేషన్ కల్పించాలి. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అవ్వరు మల్లికార్జున, బీసీ గంగులయ్య, జేవి. రమణ, బి. ఓబయ్య, పవన్ కుమార్ శ్రీనివాసులు, బాబు, వాసు, రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణంతో కన్నుల పండువగా ప్రారంభమైన పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు







తిరుచానూరు ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 17:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ప్రారంభమయ్యాయి. ముందుగా ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు తదుపరిధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శవి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి. శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.అనంతరం ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు.ఇదిలా ఉండగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.



## పద్మ సరోవరంలో పద్మావతి ఆవిర్భావం


### అంగరంగ వైభవంగా పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుచానూరు ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 17:** కలియుగ వెంకటేశ్వర స్వామి భక్తుల కోర్కెలను తీర్చేందుకు శ్రీ వైకుంఠం నుంచి శ్రీనివాసుడిగా తిరుమల శేషాచలంలో అవతరించాడు. ఇదే సమయంలోనే శ్రీ వైకుంఠంలో నివాసం ఉండే శ్రీ మహావిష్ణువు దేవేరి అయిన శ్రీ మహాలక్ష్మి భూలోకంలో మహారాష్ట్రలోని కొలహాపురి లో అవతరించినట్లు పురాణాలు ద్వారా మనకు తెలుస్తోంది.కలియుగంలో కార్తీక శుక్ల పంచమి నాడు తిరుచానూరులోని పద్మసరోవరంలో అమ్మవారు ఆవిరిపించినట్లు వెంకటేశ్వర మహత్యం ద్వారా మనకు తెలుస్తోంది. లక్ష్మీదేవి వీరలక్ష్మి గా, శ్రీవత్స లక్ష్మీ గా,మహాలక్ష్మి గాను ఇలా రూపాంతరాలలో మనకు కనబడుతుంది. ద్వాపర యుగం అనంతరం కలియుగంలో భగవంతుడు అవతరించేందుకు బృగు మహర్షి మహావిష్ణువు ను కాళీ తో తన్నడంతో లక్ష్మీదేవి కోపించి అలిగి భూలోకానికి వచ్చేసిందని, లక్ష్మి లేని వైకుంఠంలో ఉండలేక శ్రీమహావిష్ణువు లక్ష్మీని వెతుకుతూ భూలోకం లోని తిరుమల శేషాచల అడవులలోకి ప్రవేశించినట్టు మనకు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీనివాసుడు ప్రస్తుతం తిరుచానూరుగా పిలవబడే శుక మహర్షి ఆశ్రమంలో 12 సంవత్సరములు లక్ష్మీ కొరకు తపస్సు చేశారని అలాగే స్వయంగా తానే పద్మ సరోవరమును తవ్వాడని అందులో ఆకాశ గంగను నింపి లక్ష్మీ కొరకు ఎదురుచూసినప్పుడు లక్ష్మీదేవి బంగారు కమలంపై ఆవిర్భవించినట్లు తెలుస్తోంది శ్రీ వెంకటేశ్వర స్వామి ఆనందానికి అవధులు లేక తన మెడలోని పూలహారాన్ని లక్ష్మీదేవి మెడలో వేసి సంతోషపడ్డారని పద్మ





సరోవరంలోని కమలం ఎప్పుడు వాడిపోకుండా ఎదురుగా సూర్యనారాయణని ప్రతిష్టింపజేశారని వెంకటేశ్వర మహత్యం ద్వారా తెలుస్తోంది. అయితే నాగలాపురం సమీపంలోని ఆకాశరాజు ధరణి దేవి లా కు భూమిలో పద్మములో ఉద్భవించిన పద్మావతి దేవి శ్రీ





వెంకటేశ్వర స్వామి వారిని కళ్యాణమాడినట్లు . కార్తీక మాసంలో శు క్లపక్ష శుద్ధ చైతన్యం రోజున ఆవిర్భవించిన పద్మావతిని అలివేలుమంగగా ప్రస్తుతం కీర్తించబడుతోంది.

### సోమవారం నుంచి తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

టిటిడి ఈ కార్తీక బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆలయ పరిసరాలను శుభ్రం చేసి విద్యుత్ లైట్లు ఇతర అలంకారాలు తీర్చిదిద్దినట్లుగా భక్తులను రంజింప చేసే విధంగా ఆలయ పరిసరాలను తీర్చి దిద్దింది.

అమ్మవారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పశు పక్షాధులను వాహనాలగా చేసుకుని తెలుగువీధులలో విహరించనుంది.



స్వామివారికి తిరుమలలో వైఖానస ఆగమ ప్రకారం పూజలు నిర్వహిస్తే తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సంబంధించి పాంచరాత్ర ఆగమ పద్ధతిలో నిర్వహిస్తారు. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు దేశవ్యాప్తంగా ముఖ్యంగా కర్ణాటక తమిళనాడు ఆంధ్ర రాష్ట్రాల నుంచి విశేషంగా భక్తులు హాజరవుతారు. పంచమినాడు జరిగే అమ్మవారి పంచమి తీర్థ ఉత్సవానికి పుణ్య స్థానాలు ఆచరించడానికి రెండు రోజులు ముందుగానే భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. ఆరోజు నీ అమ్మవారికి తిరుమల నుంచి సారే పసుపు కుంకుమ గాజులు యజవాహనుపై తరలివస్తాయి. ఈ వేడుకను చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి పద్మస రోవర మీపానికి హాజరవుతారు

## తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తుల టార్గెట్ గా అంతర్జాతీయ సైబర్ మోసగాళ్ల హవా



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త/ నవంబర్ 17:** అంతర్జాతీయ సైబర్ మోసగాళ్ల ముఠా అతిపెద్ద కుట్రకు తెరతీసింది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుని యాడ్స్ వేదికగా నకిలీ వెబ్సైట్లు సృష్టికి భారీ మోసానికి పాల్పడుతోందని కేవలం డబ్బులు దండుకోవడమే కాకుండా బుకింగ్స్ పేరుతో లక్షల మంది భక్తుల ఆధార్ కార్డుల కాపీలు సేకరించి వాటిని జాతీయ భద్రతకు పెనుముప్పు కలిగించే విధంగా వినియోగించేందుకు ప్రయత్నిస్తోందని తిరుపతికి చెందిన సామాజిక కార్యకర్తలు తో పల్లి నందకిషోర్ మారెళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మోసపూరిత నెట్వర్క్ సాధారణ ఆర్థిక నేరం కాదని ఈ మోసపూరిత నెట్వర్క్ సాధారణ ఆర్థిక నేరం కాదని వారు స్పష్టం చేశారు. తిరుమల కొండలకు ఆనుకుని ఉన్న రాయచోటి ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదులను అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ సైబర్ మోసగాళ్లకు ఉగ్రవాద సంస్థలకు మధ్య నిధుల బదిలీకి సంబంధించిన కీలకమైన లింక్ ఉందని వారు అనుమానం వ్యక్తం చేశారు. నకిలీ గెస్ట్ హౌస్ బుకింగ్స్ ద్వారా భక్తుల నుంచి వసూలు చేస్తున్న ప్రతి రూపాయి ఉగ్రవాద సంస్థల అభివృద్ధి కోసం మళ్లిస్తున్నాను వారు ఆరోపించారు. ఈ సైబర్ మోసంపై తక్షణమే ప్రత్యేక జాతీయ భద్రత విచారణను ఆదేశించి వంటి కేంద్ర ఏజెన్సీ లతో దర్యాప్తు చేయించారని వారి డిమాండ్ చేశారు. టిటిడి అధికారులు వెంటనే అన్ని మోసపూరిత యు ఆర్ ఎల్ లు ఫోన్ నెంబర్లు అలాగే భారీ పేర్లపై జాతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్లు 312, 313 కింద కఠినమైన క్రిమినల్ కేసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. అలాగే నకిలీ ప్రకటనలను పూర్తిగా నిరోధించడానికి మోసపూరిత వెబ్సైట్లను నిలిపివేయడానికి టిటిడి అధికారిక లీగల్ సెల్ ద్వారా గూగుల్ కు తక్షణ అల్టిమేట్ ఇవ్వాలని వారు తెలిపారు టీటీడీ ఎప్పుడు ఆధార్ కార్డు కాపీలను లేదా ఓఆర్ కోడ్లను అడగదు అని స్పష్టంగా పేర్కొంటూ భక్తులకు విస్తృత స్థాయిలో ప్రజా భద్రత హెచ్చరికలను నిరంతరంగా జారీ చేయాలని వారు కోరారు

## శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో వైభవోపేతంగా మహా రుద్రయాగం

### వేద ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.

### రుద్రుడి ఆశీస్సులకై శాస్త్రోక్తంగా 'అగ్ని స్థాపన' క్రతువు.

### వేద మంత్రాల నడుమ పవిత్ర అగ్ని జననం.

### వేద ఘోషతో మార్మోగిన యాగశాల ప్రాంగణం.

### కార్తీక మాస మహా రుద్ర యాగంలో ముఖ్య అతిథిగా రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు.







పరకాల **కదిలించే వార్త/ నవంబర్ 17:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు వంశానుగత అర్చకుడు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ పర్యవేక్షణలో ప్రముఖ వేద పండితులు సంపత్ కుమార్ శర్మ నిర్వహించిన కార్తీక మాస మహా రుద్ర యాగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రాతః కాలంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగశాల ప్రవేశం, రుత్విక్ వరణం, గోపూజ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు రుద్ర నమకం, చమకాలను పఠిస్తూ మహా రుద్ర హెూమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. లోక కల్యాణం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ స్థానిక ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో తలపెట్టిన మహా రుద్ర యాగం సోమవారం రోజున 51 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.159 హెూమ గుండాలు, 644 లు జంటలు ఈ హెూమంలో పాల్గొనటం విశేషం. 'ఓం నమః శివాయ' పంచాక్షరీ మంత్రం, వేద మంత్రాల ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. యాగంలో పాల్గొన్న భక్తులు, ప్రతికూల శక్తుల నుండి రక్షణ, కుటుంబంలో సంతోషం లభిస్తాయని విశ్వసిస్తూ శివుని అనుగ్రహం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. యాగంలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన వందలాది మంది భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా భోజన సదుపాయం కల్పించే ఉద్దేశంతో ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. యాగ స్థలంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండడంతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు విశిష్ట సేవలను అందించారు. వీరితో పాటు అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, విద్యుత్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో సేవలందించి దిగ్విజయంగా నిర్వహించారు.



## ఏవీఎస్ ఓ సతీష్ కుమార్ మరణాన్ని సుమోటోగా తీసుకొని వెంటనే కరుణాకర్ రెడ్డిని అరెస్టు చేయాలి

### కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 17:** పరకామణి కేసులో ప్రధాన సాక్ష్యంగా ఉన్న ఏవీఎస్ ఓ సతీష్ కుమార్ సిట్ అధికారుల సూచన మేరకు సాక్ష్యం చెప్పడానికి వస్తున్న తరుణంలో రైలు పట్టాలకు కొంత సమీప దూరంలో శవమై పడి ఉండటంఉండటం అందరికీ తెలిసిందే.నని ఈ విషయంపై కరుణాకర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇది ఆత్మహత్య అని ఏ ఆధారాలతో ఎలా నిర్ధారించి చెప్పగలిగాడు దీని వెనుక ఎవరెవరి హస్తం ఉందో తేల్చాలంటే ముందుగా కరుణాకర్ రెడ్డిని సుమోటోగా తీసుకొని అరెస్టు చేయాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి రవికుమార్ సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు నిజాయితీ కలిగిన ఒక ఆఫీసును ఇలా దారుణంగా చంపడం పట్ల వెనుక ఉన్న హస్తాలు ఏమిటో సిట్ అధికారులు తేల్చాల్సిందని కోరారు. ఈ కేసును సిబిసిఐడి ద్వారా విచారణ జరిపించాల ని కూడా వారు డిమాండ్ చేశారు. సతీష్ కుమార్ చనిపోయి 24 గంటలు అవుతున్న ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. సతీష్ కుమార్ మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సతీష్ కుమార్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి ద్వారా డిమాండ్ చేస్తున్నామని వారు తెలియజేశారు అలాగే ఈ కేసులో సాక్షులుగా ఉన్నటువంటి వారికి సైతం రక్షణ కల్పించాలని వారు కోరారు ఈ విషయంలో సరైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా శాలివాహన సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో గూడూరు వెంకటేశ్వర్లు వెంకటయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడుల రాకతో రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యం




### ఇండస్ట్రియల్ హబ్ గా ఆంధ్రప్రదేశ్

### రూ 13 లక్షలు పెట్టుబడులు రాక

### నిరుద్యోగ యువతకు 16 లక్షలు ఉద్యోగాలు

### రాష్ట్రంలో పరిశ్రమల రూప రేఖలు మారనున్నాయి

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, టిడిపి నాయకులు వెల్లడి

తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడుల రాకతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ నుందని రాష్ట్ర అభివృద్ధి దిష్టిగా చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని సాగుతోందని తిరుపతి జిల్లాలోని ఎమ్మెల్యేలు సునీల్ కుమార్,నె లవల విజయశ్రీ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రకుమార్, టిడిపి నాయకులు నరసింహ యాదవ్ నరసింహ యాదవ్ శంకర్ రెడ్డి, శంకర్ రెడ్డిలు తెలిపారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో విజయశీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి భయపడే వారిని అయితే చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులను ఆహ్వానించి రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు అక్కయ్య రాజకీయాలతో అధికారులకు రావడానికి ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ప్రజలు అన్నీ చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో నీ కల్తీ మద్యం కల్తీ పరాకామణి దేవుడు సొమ్ము దోచిన వారిపై వస్తున్న ఆరోపణలను స్వీట్ అధికారులు విచారణ చేస్తుంటే సాక్షులను కూడా హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. గత రెండు రోజులకు ముందుగా విశాఖపట్నంలో జరిగిన సి ఐ ఐ సదస్సు విజయవంతమైందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాంతి భద్రతలకు విగాథం కలక్కుండా పాలన సాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. రానున్న కాలంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

